# అక్షరమణమాల

(శ్రీరమణ మహర్షి విరచించిన ‘అక్షరమణమాలై’ కు తెలుగు సేత)

తెలుగు అనువాదం: సురేశ్ కొలిచాల

# పాయిరం

తరుణారుణ రవి కిరణావళివలె

తరళాక్షరమణ మణిమాలన్

తనభక్తులకగు బహుతికమకలను

తొలగించుట కుపకరణముగా

కరుణాకరముని రమణాచార్యుడు

కరుణించి యిచ్చె కడుప్రీతి

అరుణాచలమే అహమను ఎరుకతో

శివసాయుజ్యము పొందెదరు

# ప్రార్థన

అరుణాచల వరునికి అక్షరమణమాలలు అర్పణ సేయగ

కరుణాకర గణపతి నీ  కరమెత్తి కాపాడుమయ్యా!

# అక్షరమణమాల

அருணாசலசிவ அருணாசலசிவ
அருணாசலசிவ அருணாசலா !
அருணாசலசிவ அருணாசலசிவ
அருணாசலசிவ அருணாசலா !

అరుణాచల శివ అరుణాచల శివ

అరుణాచల శివ అరుణాచలా!

అరుణాచల శివ అరుణాచల శివ

అరుణాచల శివ అరుణాచలా!

1.

அருணாசலம் என அகமே நினைப்பவர்
அகத்தை வேரறுப்பாய் அருணசலா !

అరుణాచలమను అనుదిన స్మరణతో

అహమును తొలగింతు వరుణాచలా!

2.

அழகு சுந்தரம்போல் அகமும் நீயும் முற்று
அபின்னமாய் இருப்போம் அருணாசலா !

సుందరమందము నీవును నేనూ

భిన్నము కాదను మరుణాచలా!

3.

அகம் புகுந்து ஈர்த்து உன் அக குகை சிறையாய்
அமர்வித்து என்கொல் அருணாசலா !

నాలో చేరి నను రక్షించి

నీగుహ బంధింతు వరుణాచలా!

4.

ஆருக்கா எனை அண்டனை அகற்றிடில்
அகிலம் பழித்திடும் அருணாசலா !

దయజూపి ఆపైన దూరము త్రోసిన

అఖిలము నిందించు నరుణాచలా!

5.

இப்பழி தப்பு, உனை ஏன் நினைப்பித்தாய்
இனியார் விடுவார் அருணாசலா !

నిందలు పొందకు నీదరి చేర్చుము

నిను విడువారెవ రరుణాచలా!

6.

ஈன்றிடும் அன்னையின் பெரிதருள் புரிவோய்
இதுவோ உனது அருள் அருணாசலா !

అమ్మను మించిన ప్రేమే నీదట!

ఇదియా నీదయ? అరుణాచలా!

7.

உனை ஏமாற்றி ஓடாது உளத்தின் மேல்
உறுதியாய் இருப்பாய் அருணாசலா !

వాంఛల చిత్తపు చంచల మదిలో

స్థిరమై ఉండుము అరుణాచలా!

8.

ஊர் சுற்றும் உளம் விடாது உனைக் கண்டு அடங்கிட
உன் அழகைக் காட்டு அருணாசலா !

ఊరంత తిరిగే ఉల్లపు తలపులు

అణగగ ద్యుతి చూపుమరుణాచలా

9.

எனை அழித்து இப்போது எனைக் கலவாவிடில்
இதுவோ ஆண்மை அருணாசலா !

నను మోహపరచి ఒగి విస్మరించుట

అది మగతనమా? అరుణాచలా!

10.

ஏனிந்த உறக்கம் எனைப்பிறர் இழுக்க
இது உனக்கு அழகோ அருணாசலா !

ఇతరులు లాగగ నీ నిదురేమిటి?

ఇది నీకు తగునా? అరుణాచలా!

11.

ஐம்புலக் கள்வர் அகத்தினில் புகும்போது
அகத்தில் நீ இலையோ அருணாசலா !

పంచేంద్రియములు మదికొల్ల గొట్టగ

మదిలోన లేవా? అరుణాచలా!

12.

ஒருவன் ஆம் உன்னை ஒளித்து எவர் வருவார்
உன் சூதேயிது அருணசலா !

నీ ఆజ్ఞ లేక ఏదైన జరుగునా?

నీ మాయలే ఇవి! అరుణాచలా!

13.

ஓங்காரப் பொருள் ஒப்பு உயர்வு இல்லோய்
உனை யார் அறிவார் அருணாசலா

ఓంకార రూపా! అసమాన భాసా!

నిన్నరయు వారెవరు? అరుణాచలా!

14.

ஔவை போல் எனக்குன் அருளைத் தளது
எனை
ஆளுவது உன் கடன் அருணாசலா

అవ్వను గాచిన నీకృప జూపుము

నన్నేలు కొనుమిక అరుణాచలా!

15.

கண்ணுக்குக் கண்ணாய்க் கண் இன்றிக்காண்
உனைக்
காணுவது எவர் பார் அருணாசலா

కంటికి కన్నై కాచే దొరవు

నిను గను వారెవ రరుణాచలా?

16.

காந்தம் இரும்பு போல் கவர்ந்து எனை விடாமல்
கலந்து எனோடு இருப்பாய் அருணாசலா

ఇనుమును విడువని సూదంటు రాయిల

నను విడువక నుండు మరుణాచలా!

17.

கிரி உரு ஆகிய கிருபைக் கடலே
கிருபை கூர்ந்து அருளுவாய் அருணாசலா

గిరిరూపమైనట్టి కరుణా సాగర

కృపజూపి నన్నేలు మరుణాచలా!

18.

கீழ்மேல் எங்கும் கிளர் ஒளி மணி என்
கீழ்மையைப் பாழ்செய் அருணாசலா

ఊర్ధ్వమధమము ఉలసిల్లు మణివే

నా అధమ గుణమడచు మరుణాచలా!

19.

குற்றம் முற்று அறுத்து எனைக் குணமாய்ப் பணித்தாள்
குரு உருவாய் ஒளிர் அருணாசலா

దుర్గుణ మెడలించి సుగుణము లొసగుము!

గురువై వెలిగే అరుణాచలా!

20.

கூர்வாட் கண்ணியர் கொடுமையில் படாது அருள்
கூர்ந்து எனைச் சேர்ந்து அருள் அருணாசலா

వాల్గంటి చూపుల వలలో పడనీక

కూరిమి నినుచేర్చు మరుణాచలా!

21.

கெஞ்சியும் வஞ்சியாய்க் கொஞ்சமும் இரங்கிலை
அஞ்சல் என்றே அருள் அருணசலா

ఎంతగ వేడిన సుంతైన కరుగవు

అభయమొసంగవా? అరుణాచలా!

22.

கேளாது அளிக்கும் உன் கேடு இல் புகழைக்
கேடு செய்யாது அருள் அருணாசலா

అడగక బ్రోచే వరదుడవను కీర్తి

కళంకము రానీకు మరుణాచలా!

23.

கையினில் கனி உன் மெய்ரசம் கொண்டு
உவகை
வெறி கொள அருள் அருணாசலா

హస్తామలకా! నీదయామృతము

గ్రోలగ జేయుము అరుణాచలా!

24.

கொடியிட்டு அடியரைக் கொல் உனைக் கட்டிக்
கொண்டு எஙன் வாழ்வேன் அருணாசலா

భక్తుల పరిమార్చు నీ భక్తుడనై

జీవించుటెట్లో! అరుణాచలా!

25.

கோபம் இல் குணத்தோய் குறியாய்
எனைக்கொளக்
குறை என்செய்தேன் அருணாசலா

కోప రహితుడవు, నాపైన కోపమా?

నా దోషమేమీ అరుణాచలా?

26.

கௌதமர் போற்றும் கருணை மாமலையே
கடைக்கணித்து ஆள்வாய் அருணாசலா

గౌతమ వందిత! కరుణా ఘననగ!

కడగంట గావుము అరుణాచలా!

27.

சகலமும் விழுங்கும் கதிர் ஒளி இன(ன்) மன
சலசம் அலர்த்தியிடு அருணாசலா

సకలము హరియించు రవికాంతి వలె నా-

హృద్జలజ మలరించు మరుణాచలా!

28.

சாப்பாடு உன்னைச் சார்ந்து உணவா யான்
சாந்தமாய்ப் போவன் அருணாசலா

ప్రసాదమునకుజేరి ప్రసాదమైతిని

శాంతిని పొందితి నరుణాచలా!

29.

சித்தம் குளிரக் கதிர் அத்தம் வைத்து அமுத வாயைத்திற அருண்மதி அருணாசலா

చిత్తము చల్లార్చు అమృత వాగ్ద్యుతి

ప్రసరించు చంద్రుడ వరుణాచలా!

30.

சீரை அழித்து நிர்வாணமாச் செய்து அருள் சீரை அழித்து அருள் அருணாசலா

అంబర మెందుకు నిర్వాణ మీవయ్య

నీదయ అంబర మరుణాచలా!

31.

சுகக்கடல் பொங்கச் சொல் உணர்வு அடங்கச் சும்மா பொருந்திடு அங்கு அருணாசலா

యదనిండి నీవుండ ఆనందముప్పొంగి

తలపుల నుడుపును అరుణాచలా!

32.

சூது செய்து என்னைச் சோதியாது இனி உன்
ஜோதி உருக்காட்டு அருணாசலா 9அ)

కపటము లాడక కరుణించి చూపుము

నీజ్యోతి రూపము అరుణాచలా!

33.

செப்படி வித்தை கற்று இப்படி மயக்கு விட்டு
உருப்படு வித்தை காட்டு அருணாசலா

మాయచదువుల మోహము పోగొట్టు

నిజవిద్య నేర్పించు మరుణాచలా!

34.

சேராய் எனில் மெய் நீராய் உருகிக் கண்நீர்
ஆற்று அழிவேன் அருணாசலா

ననుజేరకున్న నామేను నీరౌను

కన్నీరై కరుగుదు నరుణాచలా!

35.

சை எனத் தள்ளில் செய்வினை சுடும் அலால்
உய்வகை ஏது உரை அருணாசலா

ఛీయని ద్రోసిన కర్మలు గాల్చును

వేరెవరు కావగ అరుణాచలా!

36.

சொல்லாது சொலி நீ சொல் அற நில் என்று
சும்மா இருந்தாய் அருணாசலா

మాటలు వ్యర్థము మౌనము మేలని

చెప్పక చెప్పితివి అరుణాచలా!

37.

சோம்பியாய்ச் சும்மா சுகம் உண்டு உறங்கிடில்
சொல் வேறு என்கதி அருணாசலா

సోమరి నైతిని సుఖనిద్ర మరిగితి

ఏదీ గతినాకు అరుణాచలా?

38.

சௌரியம் காட்டினை சழக்கு அற்றது என்றே
சலியாது இருந்தாய் அருணாசலா

శౌర్యము చూపిన అజ్ఞాన ముడుగును

చలించ వేమయ్య అరుణాచలా!

39.

ஞமலியில் கேடா நான் என் உறுதியால்
நாடி நின் உறுவேன் அருணாசலா

కుక్కకన్న హీనమైతి! నేనింక ఏరీతి

నిన్నరసి చేరుదు నరుణాచలా!

40.

ஞானம் இல்லாது உன் ஆசையால் தளர்வு அற
ஞானம் தெரித்தருள் அருணாசலா

అజ్ఞానముచే అలమట పడితిని

సుజ్ఞాన మొసగుము అరుణాచలా!

41.

ஞிமிறு போல் நீயும் மலர்ந்திலை என்றே
நேர் நின்றனை என் அருணாசலா

వికసించని విరి ఎదుట తేటివలె

వెలియై ఉందువా అరుణాచలా!

42.

தத்துவம் தெரியாது அத்தனை உற்றாய்
தத்துவம் இது என் அருணாசலா

తత్త్వమే తెలియని నన్నెటుల జేరితివి?

ఇది ఏమి తత్త్వమో అరుణాచలా!

43.

தானே தானே தத்துவம் இதனைத்
தானே காட்டுவாய் அருணாசலா

తానే తానను తత్త్వమిదేనని

తానై చూపించు మరుణాచలా!

44.

திரும்பி அகந்தனைத் தினம் அகக்கண் காண்
தெரியும் என்றனை என் அருணாசலா

లోనికి తిరిగి లోచూపు సారించ

తెలియునని తెలిపితి వరుణాచలా!

45.

தீரம் இல் அகத்தில் தேடி உந்தனை யான்
திரும்ப உற்றெனன் அருள் அருணாசலா

అధైర్య హృదయాన అన్వేషణజేసి

నిను కనుగొంటిని అరుణాచలా!

46.

துப்பறிவு இல்லா இப்பிறப்பு என் பயன்
ஒப்பிட வாய் ஏன் அருணாசலா

తత్వచింతనము లేని జీవనము

దేనితో పోల్చను? అరుణాచలా!

47.

தூய்மன மொழியர் தோயும் உன் மெய் அகம்
தோயவே அருள் என் அருணாசலா

పరిశుద్ధ మతిగల సజ్జనులు చేరే

సద్గతి నాకొసగు మరుణాచలా!

48

தெய்வம் என்று உன்னைச் சாரவே என்னைச்
சேர ஒழித்தாய் அருணாசலா

దైవమని దరిజేర నాభవము పూర్తిగ

నశియింప జేసితివి అరుణాచలా!

49.

தேடாது உற்ற நல் திருவருள் நிதி அகத்
தியக்கம் தீர்த்து அருள் அருணாசலா

అడగక పొందిన అనుగ్రహనిధివీవు

నా వ్యథ తీర్చుము అరుణాచలా!

50.

தைரியமோடும் உன் மெய் அகம் நாட யான்
தட்டழிந்தேன் அருள் அருணாசலா

ధైర్యముతో నీ నిజరూప మరసితి

నా అహము నశియించె నరుణాచలా!

51.

தொட்டு அருட்கை மெய் கட்டிடாய் எனில் யான்
நட்டமாவேன் அருள் அருணாசலா

నీచేయి తాకక నీ స్పర్శ సోకక

నాబ్రతుకు వ్యర్థము అరుణాచలా!

52.

தோடம் இல் நீ அகத்தோடு ஒன்றி என்றும்
சந்தோடம் ஒன்றிட அருள் அருணாசலா

అచ్యుత నీతో ఐక్యత పొందిన

నిత్యానందమే అరుణాచలా!

53.

நகைக்கு இடம் இலை நின் நாடிய எனை அருள்
நகையிட்டுப் பார் நீ அருணாசலா

నగుబాటు చేయకు పరిహాస మాడకు

నగుమోముతో బ్రోవు మరుణాచలా!

54.

நாணிலை நாட்ட நானாய் ஒன்றி நீ
தாணுவா நின்றனை அருணாசலா

సిగ్గని తలచక నీపొందు గోరితి

స్థాణువై ఉంటివేం? అరుణాచలా!

55.

நின் எரி எரித்து எனை நீறு ஆக்கிடுமுன்
நின் அருள் மழை பொழி அருணாசலா

నీ జ్ఞాన జ్వాలలు ననుగాల్చక మును

నీదయ వర్షించు మరుణాచాలా!

56.

நீ நான் அறப்புலி நிதம் களிமயமா
நின்றிடும் நிலை அருள் அருணாசலா

నీవే నేనగు నిత్యానందపు

స్థితినాకు కరుణించు మరుణాచలా!

57.

நுன்னுரு உனையான் விண்ணுரு நண்ணிட
எண்(ண) அலை இறும் என்று அருணாசலா

నీ అణురూపము నే కనుగొనుటకు

తలపుల అలలుడుపు మరుణాచలా!

58.

நூலறிவு அறியாப் பேதையன் எந்தன்
மால் அறிவு அறுத்து அருள் அருணாசலா

సుజ్ఞాన మెరుగని ఈ పామరుని

అజ్ఞాన మణచుము అరుణాచలా!

59.

நெக்கு நெக்கு உருகி யான் புக்கிட உனைப்புகல்
நக்கனா நின்றனை அருணாசலா

అణువణువు కరిగి నీలో జేరితి

నగ్నునిగ నిలిచితి వరుణాచలా!

60.

நேசம் இல் எனக்கு உன் ஆசையைக் காட்டி நீ
மோசம் செயாது அருள் அருணாசலா

ప్రేమే తెలియని నాకాశ జూపితివి

మోసము జేయకు మరుణాచలా!

61.

நைந்து அழி கனியால் நலன் இலை பதத்தில்
நாடி உட்கொள் நலம் அருணாசலா

కుళ్లిన పండేల? ఒప్పార మాగిన

ఫలమే గైకొను మరుణాచలా!

62.

நொந்திடாது உந்தனைத் தந்து எனைக்
கொண்டிலை
அந்தகன் நீ எனக்கு அருணாசலா

నిన్నొసగి బదులుగ ననుగైకొంటివి

నా భవహరుడవు అరుణాచలా!

63.

நோக்கியே கருதி மெய் தாக்கியே பக்குவம்
ஆக்கி நீ ஆண்டு அருள் அருணாசலா

నీచూపు స్పర్శల పక్వము గావించి

నన్నేలుకొనుమిక అరుణాచలా!

64.

பற்றி மால்விடம் தலையுற்று இறுமுனம் அருள்
பற்றிட அருள்புரி அருணாசலா

మాయావిషమే తలకెక్కక మును

నీకృపతో బ్రోవు మరుణాచలా!

65.

பார்த்தருள் மால் அறப் பார்த்தினை எனின்
அருள்
பார் உனக்கு ஆர் சொல்வர் அருணாசலா

మాయను తొలగించు దయజూపి రక్షించు

నీకెవరు చెప్పగల రరుణాచలా!

66.

பித்துவிட்டு உனை நேர் பித்தன் ஆக்கினை
அருள்
பித்தம் தெளி மருந்து அருணாசலா

పిచ్చి పోవుటకు నీ పిచ్చిలో బడితి

నాపిచ్చి మాన్పుము అరుణాచలా!

67.

பீதிஇல் உனைச் சார் பீதியில் எனைச்சேர்
பீதி உந்தனக்கு ஏன் அருணாசலா

భీతిలేని నిను జేర భీతితో వచ్చితిని

భీతి నీకెందుకో అరుణాచలా?

68.

புல்லறிவு ஏது உரை நல்லறிவு ஏது உரை
புல்லிடவே அருள் அருணாசலா

చెడు జ్ఞానమేదీ? సుజ్ఞానమేదీ?

నినుజేరు జ్ఞానమొస గరుణాచలా!

69.

பூமணம் மா மனம் பூரண மனம் கொளப்
பூரண மனம் அருள் அருணாசலா

ఇహలోక వాసన విడలేని నాకు

పూర్ణ గంధ మొసగుము అరుణాచలా!

70.

பெயர் நினைத்திடவே பிடித்து இழுத்தனை உன்
பெருமை யார் அறிவர் அருணாசலா

నీపేరు తలచగ నీవైపు లాగితివి

నీ మహిమ లెరుగము అరుణాచలా!

71.

பேய்த்தனம் விட விடாப்பேயாப் பிடித்து எனைப்
பேயன் ஆக்கினை என் அருணாசலா

దయ్యము పోగొట్టు దయ్యమై పట్టితివి

దయజూపు దైవమా! అరుణాచలా!

72.

பைங்கொடியா நான் பற்றின்றி வாடாமல்
பற்றுக் கோடாய்க் கா அருணாசலா

పైకెగయు తీగకు పందిరి వోలే

పట్టుకొమ్మై కావు మరుణాచలా!

73.

பொடியான் மயக்கி என் போதத்தைப் பறித்து
உன்
போதத்தைக் காட்டினை அருணாசலா

మైకాన ననుముంచి నాబుద్ధి హరియించి

నీ బోధ నొసగితి వరుణాచలా!

74.

போக்கும் வரவும் இல் பொது வெளியினில் அருட்
போராட்டம்காட்டு அருணாசலா

పోకయు రాకయు లేనట్టి తావున

పోరాటమే జూపు మరుణాచలా!

75.

பௌதிகம் ஆம் உடல் பற்று அற்று நாளும் உன்
பவிசு கண்டுற அருள் அருணாசலா

భౌతిక బంధాల నెడలించి ఎపుడూ

నీ రూపు గననిందు మరుణాచలా!

76.

மலைமருந்து இட நீ மலைத்திடவோ அருள்
மலை மருந்தாய் ஒளிர் அருணாசலா

మలయౌషధమిడ అరమరలేలనో?

ఔషధగిరి నీవు! అరుణాచలా!

77.

மானங்கொண்டு உதுபவர் மானத்தை அழித்து அபிமானமில்லாது ஒளிர் அருணாசலா

మాన వంతుల మానము హరియించు

అభిమాన రహితా! అరుణాచలా!

78.

மிஞ்சிடில் கெஞ்சிடும் கொஞ்ச அறிவன்யான் வஞ்சியாது அருள் எனை அருணாசலா

మించిన గర్వము కుంచిన వినెదను

వంచింపక బ్రోవు మరుణాచలా!

79.

மீகாமன் இல்லாமல் மாகாற்று அலை கலம் ஆகாமல் காத்தருள் அருணாசலா

ఓడంగిలేని ఓడను నేను

కడలిలో కాపాడు మరుణాచలా!

80.

முடு அடி காணா முடி விடுத்து அனைநேர்
முடுவிடக் கடனிலை அருணாசலா

తుదిమొదలెరుగని జడముడి నాది

తల్లివై ముడివిప్పు మరుణాచలా!

81.

மூக்கிலன் முன்காட்டும் முகுரம் ஆகாது
எனைத்
தூக்கி அணைந்து அருள் அருணாசலா

ముక్కిడి ముందరి ముకురము వలెగాక

మురిపముగ బ్రోవు మరుణాచలా!

82.

மெய்யகத்தின் மன மென்மலர் அணையில் நாம்
மெய் கலந்திட அருள் அருணாசலா

తను మందిరమున మది మృదుశయ్యపై

నను కూడి కావుము అరుణాచలా!

83.

மேன்மேல் தாழ்ந்திடும் மெல்லியர்ச் சேர்ந்து நீ
மேன்மை உற்றனை என் அருணாசலா

దీనత నొందిన భక్తులు నినుజేర

మిక్కటమైతివి అరుణాచలా!

84.

மை மயல் நீத்து அருள் மையினால் உனது
உண்மை
வசம் ஆக்கினை அருணாசலா

మదిలో మాయలు పాయగ నీదయ

పూతకు వశమైతి నరుణాచలా!

85.

மொட்டை அடித்தெனை வெட்ட வெளியில் நீ
நட்டம் ஆடினை என் அருணாசலா

నాతల బోడిజేసి ఆ వెలిస్థలమున

నట్టాడు టేలకో అరుణాచలా!

86.

மோகம் தவிர்த்து உன் மோகமா வைத்தும் என் மோகம் தீராய் என் அருணசலா

మోహము దీరగ నిను మోహించితి

మోహము తీర్చవా? అరుణాచలా!

87.

மௌனியாய்க் கல்போல் மலராது இருந்தால் மௌனம் இது ஆமோ அருணசலா

మౌనియై పలుకక రాయిగ నున్నచో

మౌనమిదేనా? అరుణాచలా!

88.

யவன் என் வாயில் மண்ணினை அட்டி என் பிழைப்பு ஒழித்தது அருணசலா

నా నోట మన్నే కొట్టినది ఎవరో?

నా బ్రతుకు వట్టిదాయె నరుణాచలా!

89.

யாரும் அறியாது என் மதியினை மருட்டி
எவர் கொளை கொண்டது அருணசலா

ఎవరికి తెలియక నా మది వశపరిచి

కొల్లగొనె నెవరో? అరుణాచలా!

90.

ரமணன் என்று உரைத்தேன் ரோசம் கொளாது
எனை ரமித்திடச் செயவா அருணசலா

రమణుడవని నిను రమ్మంచు పిలిచిన

రమింప జేయుము అరుణాచలా!

91.

ராப்பகல் இல்லா வெறு வெளி வீட்டில்
ரமித்திடுவோம் வா அருணசலா

రేపవలు లేని వెలి వీధిలోన

రమింప రావో అరుణాచలా!

92.

லட்சியம் வைத்து அருள் அஸ்திரம் விட்டு எனை
பட்சித்தாய் பிராணனோடு அருணசலா

గురిజూచి నామీద నీదయ బాణాలు

కూర్చితివి నాప్రాణ మరుణాచలా!

93.

லாபம் நீ இகபரலாபம் இல் எனை உற்று
லாபம் என் உற்றனை அருணாசலா

లాభమే నీ పొందు, లాభహీనుడ నేను

ననుగూడి లాభమేమి? అరుణాచలా?

94.

வரும்படி சொலிலை வந்து என்படிஅள
வருந்திடு உன் தலைவிதி அருணசலா

రమ్మన్న నీవే నను భరియించుట

నీ తలరాతే అరుణాచలా!

95.

வாவென்று அகம் புக்கு உன் வாழ்வு அருள் அன்றே
என் வாழ்வு இழந்தேன் அருள் அருணசலா

రా రమ్మని పిలువగ నీలో చేరితి

ఆనాడే బ్రతుకీల్గె నరుణాచలా!

96.

விட்டிடில் கட்டமாம் விட்டிடாது உனை உயிர்
விட்டிட அருள்புரி அருணசலா

విడిచిన కష్టమగు, విడువక నిన్నే

విడిచెద ప్రాణము లరుణాచలా!

97.

வீடு விட்டு ஈர்த்து உளவீடு புக்குப் பைய உன்
வீடு காட்டினை அருள் அருணாசலா

ఇంటినుండి ననులాగి లోనింటిలో త్రోసి

నీయిల్లు జూపుము అరుణాచలా!

98.

வெளிவிட்டேன் உம்செயல் வெறுத்திடாது உன் அருள்
வெளிவிட்டு எனைக்கா அருணாசலா

నలుగురిలో నీపనులు వెల్లడి జేసితి

కినియక ననుగావు మరుణాచలా!

99.

வேதாந்தத்தே வேறு அற விளங்கும்
வேதப் பொருள் அருள் அருணாசலா

వేదాంతమునజెప్పు అద్వైత భావన

వేదార్థ మెరిగింపు మరుణాచలా!

100.

வைதலை வாழ்த்தா வைத்து அருட்குடியா
வைத்து எனை விடாது அருள் அருணாசலா

నానిందలు స్తుతిగ భావించి కరుణించు

విడువక ననుగావు మరుణాచలా!

101.

அம்புவில் ஆலிபோல் அன்பு உரு எனில் எனை
அன்பாக் கரைத்து அருள் அருணாசலா

నీటిలో హిమమే కరిగిన విధముగ

నీలో కరిగించు మరుణాచలా!

102.

அருணை என்று எண்ண யான் அருள் கண்ணி பட்டேன்
உன் அருள்வலை தப்புமோ அருணாசலா

అరుణాచలమని తలచిన వెంటనే

నీవలలో చిక్కితి నరుణాచలా!

103.

சிந்தித்து அருள்படச் சிலந்தி போல் கட்டிச்
சிறையிட்டு உண்டனை அருணாசலா

తలచిన క్షణమే సాలీడువలె పట్టి

చెరలోన ఉంచితివి అరుణాచలా!

104.

அன்பொடு உன் நாமம் கேள் அன்பர்தம் அன்பருக்கு
அன்பன் ஆயிட அருள் அருணாசலா

భక్తితో నీపేరు తలచే భక్తుల

భక్తునిగ వరమివ్వు మరుణాచలా!

105.

என்போலும் தீனரை இன்புறக் காத்து நீ
எந்நாளும் வாழ்ந்து அருள் அருணாசலா

నావంటి దీనుల నింపార గాచుచు

సతతము వర్ధిల్లు మరుణాచలా!

106.

என்புருகு அன்பர்தம் இன் சொற்கொள் செவியும் என்
புன்மொழி கொள அருள் அருணாசலா

మహాభక్తుల గానము వినుచెవిన

నా నుడువుల విను మరుణాచలా!

107.

பொறுமையாம் பூதர புன்சொலை நன்சொலாப்
பொறுத்து அருள் இஷ்டம் பின் அருணாசலா

క్షమగల గిరివే, నా అల్పోక్తులు

సద్వాక్కులుగ గొను మరుణాచలా!

108.

மாலையளித்து அருணாசல ரமண என்
மாலை அணிந்து அருள் அருணாசலா

మాలను నాకొసగు మరుణాచల రమణ

నా మాల ధరియించు మరుణాచలా!

அருணாசலசிவ அருணாசலசிவ
அருணாசலசிவ அருணாசலா !
அருணாசலசிவ அருணாசலசிவ
அருணாசலசிவ அருணாசலா !

అరుణాచల శివ అరుణాచల శివ

అరుణాచల శివ అరుణాచల శివ

అరుణాచల శివ అరుణాచల శివ

అరుణాచల శివ అరుణాచల శివ

அருணாசலம் வாழி அன்பர்களும் வாழி
அக்ஷர மணமாலை வாழி.

మంగళము అరుణాచలమునకు

మంగళము అఖిలాండ భక్తులకు

మంగళము అక్షరమణ మాలకును!

జయమంగళం నిత్యశుభమంగళం!